## క్లుప్తంగా

### త్రైత సిద్ధాంత క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం అర్బన్:** స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ధర్మవరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆచారి, సభ్యులు నాగేంద్ర, రంగా, భాస్కర్, కేతా నారాయణ, సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం రంగా పాల్గొన్నారు.

### వడ్డెర్లకు 'పల్లె' చేసిందేమీ లేదు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వడ్డెర్లు

**ఓడీచెరువు:** మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి తమకు చేసిందేమీ లేదని వడ్డెర్లు విమర్శించారు. ఆదివారం వారు ఆదివారం నాయనకోట, వీరప్పగారిపల్లి, చెరువుమునెప్పగారిపల్లి, నవాబుకోటలో వైఎస్సార్‌సీపీ తరఫున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె 20 ఏళ్ల నుంచి వడ్డెర్లను ఇప్పుడు తాము టికెట్ ఆశిస్తుంటే చులకనగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగులప్ప, డీలర్లు శ్రీనివాసులు, ఉత్తప్ప, ఈశ్వరయ్య, సోము, ఆదినారాయణ, వీరాంజినేయులు, మల్లికార్జున, పెద్దన్న, నారాయణ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

### 'మంగళకర'లో ఉచిత ఎంసెట్ కోచింగ్

**పుట్టపర్తి అర్బన్:** జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు సోమవారం నుంచి ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు కరస్పాండెంట్ సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రోజూ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ శిక్షణ ఉంటుందని తెలిపారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

**బత్తలపల్లి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం ఈదుల ముష్టూరులో ఎస్‌ఐ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం అనుమానితుల ఇళ్లు, రౌడీ షీటర్లలో ఇళ్లలో సోదాలు చేశారు. ఈసందర్భంగా ఎస్‌ఐ గ్రామస్తులతో సమావేశమయ్యారు. గొడవలకు దిగకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏఎస్‌ఐలు సోమశేఖర్‌మూర్తి, తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

### కేంద్ర బలగాల కవాతు



ఓరువాయిలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**నల్లచెరువు:** మండలంలోని మల్లిరెడ్డిపల్లి, సానేవారిపల్లి, మారిశెట్టిపల్లి, ఓరువాయి గ్రామాల్లో ఆదివారం ఎస్‌ఐ లింగన్న ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ గ్రామంలో శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కవాతు అనంతరం తన సిబ్బందితో కలిసి కదిరి-మదనపల్లి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు.

# వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా చేరికలు



పార్టీలోకి చేరిన వారితో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 50 కుటుంబాలు

**ఓడీచెరువు:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ లకీతతంగా సంక్షేమ ఫలాలు అందించారని, ఆయన పాలన నచ్చే టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ చేరుతున్నట్లు వెంకటాపురం పంచాయతీ వాసులు పేర్కొన్నారు. ఆదివారం వారు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. పార్టీలోకి చేరిన వారిలో నరసింహారెడ్డి, ఈశ్వరప్ప, రమణప్ప, శివన్న, ఆదినారాయణ, వెంకటరమణ, బావయ్య, కృష్ణారెడ్డి, ఈశ్వరరెడ్డి, ధనుష్, శంకర్ రెడ్డి, జయరామిరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఆనందరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, సొసైటీ డైరెక్టర్ మధు, సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొత్తచెరువులో కొనసాగుతున్న వలసలు**

• 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

**కొత్తచెరువు:** కొత్తచెరువులో టీడీపీ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యలయంలో మండల కేంద్రానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రామన్న, ఆంజనేయులు, భాస్కర, శ్రీరాములు, గోపాల్, పెద్దన్న ,సుబ్బు, వేణు, కుమార్, రాజు, సుబాన్, దిలీప్, సాయికుమార్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని, వారందరికీ పార్టీలో సముచితస్థానం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికలలో పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామన్నారు.

**సత్యసాయిజిల్లా వ్యతిరేకి పల్లె రఘునాథరెడ్డి**

సత్యసాయి జిల్లా వ్యతిరేకి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి అని ఎమ్మెల్యే విమర్శించారు. హిందుపురం జిల్లాగా ఉండాలని బాలకృష్ణకు లెటర్ ఇచ్చి ఈరోజు ఏ మోహం పెట్టుకుని పుట్టపర్తిలో పర్యటిస్తున్నాడని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు నింపే పనులు జోరుగా కొనసాగుతన్నాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అంగడి సోమశేఖర్‌రెడ్డి, తలమర్ల రెడెప్ప రెడ్డి, దాల్‌మిల్ సూరి, మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, వైస్‌ఎంపీపీ సరళ, నాయకులు మటన్‌శంకర్, పాదయాత్ర వాల్మీకి శంకర్, నాగరాజు, చిన్నపోళ్ల నాగభూషణ, అంగడి సత్తి, నారేపల్లి సంజీవరెడ్డి ముస్కిన్, వెంకటరాముడు, ఎల్లప్ప, అశోక్, రఫీ, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

### వంకరకుంటలో టీడీపీకి ఎదురుదెబ్బ

• 234 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**నల్లమాడ:** వంకరకుంట, నల్లమాడ గ్రామ పంచాయితీల్లో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదివారం టీడీపీని వీడి 234 కుటుంబాలు ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వంకరకుంట పంచాయితీ నాయకులు, సర్పంచ్ కుళ్లాయప్ప, నాయకులు విజయశేఖర్‌రెడ్డి, ఓబిరెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ ఏ.రఘునాథరెడ్డి, అరవిందరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్టీ విభాగ జోనల్ ఇన్‌చార్జ్ డుంగావత్ రమేష్ నాయక్, కుళ్లాయినాయక్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో శ్రీధర్ బాబు, చంద్ర, ఆదినారాయణరెడ్డి, చిన్నారెడ్డి, గంగాద్రి, గాయిత్రి, అంకప్ప, కిష్టప్ప, గంగులప్ప, బడెమ్మ, కేశప్ప, నరేష్, చిన్న అంకప్ప, నాగేశ్వర, జగదీష్, వెంకటనర్సు, చిరంజీవి, మునేంద్రబాబు, రమేష్‌బాబు, సానే రామచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, హుస్సేన్, సిద్దు, నారాయణ స్వామి, నాగేశ్వర, నల్లప్ప, చిన్నప్ప, రాజశేఖర్, రామస్వామి, రాము, అంకే నాగేంద్ర, శంకర, పవన్‌కుమార్, కే.బాబు, ఎద్దులవాండ్లపల్లి తండాకు చెందిన తులసేనాయక్, గోపాల్‌నాయక్, నారాయణస్వామినాయక్, ముత్యాలమ్మ, కుటాలపల్లి తండాకు చెందిన రవీంద్రనాయక్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు హైదరాబాదు ఓబిరెడ్డి, చిన్నాగప్ప, పాపిరెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, కేశప్ప, ఈశ్వర్‌రెడ్డి, రమణ, చిన్నా పాల్గొన్నారు.

### నేడు 22వ వార్డులో ఎన్నికల ప్రచారం

**కదిరి టౌన్:** స్థానిక 22వ వార్డులోని జామియా మసీదు నుంచి సోమవారం ఉదయం 8 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

### ఇఫ్తార్ విందు



ముస్లింలకు బిర్యానీ పాకెట్లు అందిస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

**తాడిమర్రి:** స్థానిక జామియా మసీదులో ముస్లిం సోదరులకు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లింలు మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ ముస్లింలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లింలు చంద్రశేఖర్‌రెడ్డికి శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పోరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, యువ నాయకులు తాడిమర్రి చెన్నారెడ్డి, మారక శివారెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, తాడిమర్రి రమణారెడ్డి, తాడిమర్రి శ్రీధర్ రెడ్డి, ఆర్వేటి కాటమయ్య, కో ఆప్షన్ సభ్యులు బాబాఫ క్రొద్దీన్, అన్వర్, హోటల్ మహబాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు డ్యాంకు నీరిచ్చిన ఘనత మాదే



ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రామగిరి:** 30 ఏళ్లగా చుక్కనీరు లేక కళ తప్పిన పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీదే అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంతిమర్రి, కలికివాండ్లపల్లి, పెనుబోలు, పి.కొత్తపల్లి, ఏడుగురాకులపల్లి, పేరూరు గ్రామాల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిటాల కుటుంబం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాత్రం గ్రామాల్లోకి వచ్చి మేం అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. గత టీడీపీ పాలనలో డ్వాక్రా, రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన చరిత్ర వారికే దక్కుతుందన్నారు. అయితే గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేర్చిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సచివాలయ, వలంటర్ వ్యవస్థను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. ప్రతి నెలా ఉదయాన్నే పింఛన్లు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్లకు రైతులు భూములిచ్చారని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతాల్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 7,000 మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. అంతేకాక రామగిరి బంగారు గనులు తెరిపించేందకు సన్నాహకాలు పూర్తి అయ్యాయని, త్వరలోనే గనులు తెరిపించి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు కూటమి మాయ మాటలు చెప్పి ప్రజలను మోసగించేందుకు మరోసారి వస్తోందన్నారు. వీరి మాటలు నమ్మి గతంలో ఎన్ని ఇబ్బందులు పడ్డామో గుర్తు చేసుకోవాలన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి, గెలిపించాలని కోరారు.

**మైనార్టీల సంక్షేమమే ధ్యేయం**

రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలతో పాటు మైనార్టీల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పేరూరు మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మైనార్టీలకు పెద్దపీట వేసి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి పదవులు కట్టబెట్టారని తెలిపారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారంలో గ్రామస్తులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి, ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీలు నాగార్జున, మారుతి, మండల కన్వీనర్ కత్రాహనుమంతరెడ్డి, సర్పంచ్‌లు రాజేష్, మీనుగనాగరాజు, సిద్ధన్న, చెన్నకేశవరెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ ముజుబుర్, నాయకులు నరసింహారెడ్డి, వెంకట రెడ్డి, మల్లికార్జున, దాసరిమోహన్, జనార్దన్ ఇతరులు పాల్గొన్నారు.

## పార్టీలో ఉన్న వారిని మళ్లీ చేర్చుకుంటారా?



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు

**రామగిరి:** టీడీపీలో ఉన్న నాయకులకే మళ్లీ కండువాలు వేసి, పార్టీలోకి చేర్చుకుంటారా అని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. ఆదివారం మండలంలోని పేరూరులో మండల కన్వీనర్ కత్రా హనుమంతరెడ్డి, సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, సిద్ధన్న, ఓబిరెడ్డి, మండల అగ్రిబోర్డ్ చైర్మన్ నరసింహారెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దిక్కుతోచని స్థితిలో టీడీపీ నాయకులు పార్టీలో ఉన్న వారికే మళ్లీ కండువాలు వేసి, కొత్తగా వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చినట్లు పచ్చ మీడియాలో వార్తలు రాయించుకోండం హాస్యాస్పదంగా ఉందన్నారు. పరిటాల కుటుంబం బడుగు, బలహీన వర్గాలను విస్మరించిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకోవడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. మండలంలోని చెర్లోపల్లి ఎస్టీ కాలనీలో తాగునీటి కోసం కాలనీవాసులు కొంతసొమ్ము జమ చేసుకుని బోరుకు మోటరు బిగించుకుంటే ఆ విషయాన్ని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తూ గ్రామాల్లో చిచ్చురేపుతున్నారన్నారు. వీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో టీటీపీ కూటమికి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నసనకోట ముత్యాలప్ప, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిద్దాం





మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ చిత్రంలో డీసీఎంఎస్ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి , బత్తలపల్లిలో శాంతమ్మకు స్వాగతం పలుకుతున్న నాయకులు

**తాడిమర్రి:** వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం బోయ శాంతమ్మ తాడిమర్రిలోని డీసీఎంఎస్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ముందుగా డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి బోయ శాంతమ్మకు టపాసులు పేల్చుతూ, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు ఆమెకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోయ శాంతమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీతోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. సీఎం జగనన్న హయాంలో బీసీలు రాజకీయంగా, సామాజిక, ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. సీఎం జగన్ వాల్మీకులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పోరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, తాడిమర్రి రమణారెడ్డి, మారక శివారెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సన్నప్పయ్య, చింతకాయల కిష్టప్ప, నారాయణ స్వామి, విశ్వనాథ్, రామాంజినేయులు, రాజా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దకోట్లలో ప్రచారం..**

ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ పెద్దకోట్ల గ్రామంలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని, తనను అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చిల్లవారిపల్లి కాటికోటేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేయించారు. నాయకులు పాటిల్ ప్రకాష్‌రెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, మోదుగులకుంట మోహన్‌రెడ్డి, వెంకటవరద, నరసింహారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు ఘన స్వాగతం**

**బత్తలపల్లి:** ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, వాల్మీకి బోయ సంఘం నేత సాంబ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. సొసైటీ డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు బండి నాగభూషణ, ఉపేంద్రరెడ్డి, రాజవీరారెడ్డి, వెంకటరమణ, జలాలపురం రవీంద్రారెడ్డి, కుమ్మర రామకృష్ణ, బడన్నపల్లి సూర్యనారాయణరెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు చెడిపోతుల రామకృష్ణ, లింగమయ్య, ఈశ్వరయ్య, మండల నారాయణ, సాకే గోపాల్, రాఘవంపల్లి రాజేష్, రఘు, ముష్టూరు వెంగన్న, నరసప్ప పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**ముదిగుబ్బ:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. ప్రాథమిక దశలో ఏ జబ్బునైనా నివారించవచ్చున్నారు. అలాగే వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సరస్వతమ్మ, పీహెచ్ఎన్ నాగరత్నమ్మ, సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'టీడీపీ మాటలు నమ్మి మోసపోవద్దు'



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

**అమడగూరు:** ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నేతలు మాయమాటలు చెబుతారని, వారిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పూలకుంటపల్లి, బచ్చలవాండ్లపల్లి, ఏటిగడ్డతండా, బోడిగుండ్లపల్లి, కుమ్మరిండ్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ కవితాశివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, సర్పంచ్ అర్పిత, ఎంపీటీసీ శకుంతలమ్మ, సురేంద్రరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామకృష్ణ, మల్లిరెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీలోకి చేరిక**

ఏ కొత్తపల్లికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఆదివారం పూలకుంటపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి పార్టీలోకి వచ్చినట్లు వారు తెలిపారు.

### బంగారు నగల దొంగలు దొరికారు

**గౌరిబిదనూరు :** చిక్కబళ్లాపురం జిల్లా మంచేనహళ్లిలో మెయిన్ రోడ్డులో ఉన్న బీసీఎస్ నగల దుకాణంలో చోరీకి పాల్పడిన నిందితులు దొరికారు. కదిరికి చెందిన లేట్ షాహజాన్ కుమారుడు రైస్‌అలీ(50), జాఫర్ కుమారుడు సిరాజ్ (41)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు శుక్రవారం నగల దుకాణంలోకి వెళ్లి యజమాని మలికార్జునాచారిని మాటల్లో పెట్టి బంగారు చైన్‌తో ఉడాయించారు. యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్‌ఐ మూర్తి కేసు దర్యాప్తు చేపట్టారు.

# జెండాలు కలవడం కాదు... ప్రజల గుండెల్లో నిలవాలి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 6వవార్డులో వైఎస్సార్‌సీపీలోకి 520 టీడీపీ కుటుంబాలు



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం అర్బన్:** 'జెడాలు కలవడం కాదు.. ప్రజల గుండెల్లో నిలవాలి. నా వల్ల మీకు మంచి జరిగింటేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 6వవార్డులో ఆదివారం 520 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వారందరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పాలన గురించి ఇళ్ల వద్ద చర్చించుకుని ఎవరు అధికారంలో ఉంటే పేదల అభివృద్ధి జరుగుతుందో ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. కరోనా సమయంలో పిల్లలు స్కూల్‌కు వెళ్లకపోయినా అమ్మఒడి వేశారని, మగ్గాలు నేయకపోయినా నేతన్న నేస్తం డబ్బు అకౌంట్‌లోకి వేశారన్నారు. చంద్రబాబు మూడు సార్లు సీఎం అయినా ఏరోజు ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, 6వవార్డు ఇన్‌చార్జ్ కాచర్ల అంజి, చేనేత ప్రముఖులు మాధవ నాగరాజు, సిద్ధి రాజేష్, బుడగల శంకర్, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, జేసీబీ రమణ, పెనుజూరు నాగరాజు, శంకర్‌తేజ, కత్తె ఆదిలక్ష్మి, కేతా లోకేష్, జిలాన్‌బాష, బ్రహ్మయ్య, శివ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు ప్రకాష్, నాయకులు చాంద్‌బాషా, మేడాపురం సూరి, చిల్లా భాస్కర్‌రెడ్డి, తొండమాల రవి, శ్రీనివాసులు, శంకర్ యుగంధర్, తీర్థాల రమణ, బాలంగోపాల్, గడ్డం రంగా, సుబహాన్, రమాదేవి, చెలిమి పెద్దన్న, రామకృష్ణ, కత్తె పెద్దన్న, అమీర్‌బాష, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**జియో రీచార్జ్‌లా తయారయ్యారు....**

'సూరి ఓడిపోయిన 20 రోజులకే టీడీపీని వదిలి పెట్టి పారిపోయాడు. శ్రీరామ్ రాప్తాడు నుంచి ఎందుకు వచ్చాడో తెలీదు. జనసేన నాయకుడు ఏమో సందులన్నీ తిరిగి పోయాడు. ఇప్పుడు నాలుగో వ్యక్తి వచ్చాడు. జియో టాప్‌అప్ రీచార్జ్ కార్డులా తయారయ్యారు' అంటూ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఒక్కో నెల ఒక్కో టాప్ అప్ రీచార్జ్ కార్డు వేయించుకునేలా ఒక్కోసారి ఒక్కో నాయకుడు వస్తున్నాడన్నారు. వీరంతా ప్రజలకు మంచి చేస్తామని చెప్పలేదని, నిరంతరం పిలిస్తే పలికే ఎమ్మెల్యేకే ప్రజలు పట్టం కడతారన్నారు. గుడ్ మార్నింగ్ అంటూ ప్రతి గడపకు వచ్చి ప్రజల సమస్యలను అడిగి మరీ పరిష్కరించానని, చివరికి చిన్న పిల్లలకు సైతం కేతిరెడ్డి వస్తాడు కేతిరెడ్డికి చెప్తా అనే స్థాయికి ఎదిగానన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు.